


# మహోన్నతుడు మహాత్మా పూలే

5 లో

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 12, ఏప్రిల్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ

## అభ్యర్థిగా రాయల...?



ప్రత్యేక ప్రతినిధి, కెరటం న్యూస్

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రాయల నాగేశ్వరరావు పేరు ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతిపాదించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎంపీ టిక్కెట్ కోసం రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి సోదరుడు ప్రసాద్ రెడ్డి,ఇంకో వైపు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల తనయుడు యుగేందర్ మిగతా 2లో..

### అల్లా కృప, దయ

# అందరిపై ఉండాలి



- అన్నదమ్ముల్లా కలసి మెలసి ఉన్నాం..
- పార్లమెంట్ లో ముస్లిం సోదరుల గురించి గొంతెత్తి మాట్లాడాను..
- కేసీఆర్ పాలనలో ముస్లిం లకు అధిక ప్రాధాన్యత..
- కొత్త సంవత్సరం లో రైతులు పుష్కలమైన పంటలతో ఆనందంగా జీవించాలి
- రంజాన్ సందర్భంగా ఖమ్మం గొల్లగూడెంలో జరిగిన ముస్లింల సామూహిక ప్రార్ధనల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

2 లో



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

- అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు
- ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ లో పూలే విగ్రహానికి పూల మాల వేసి, ఘనంగా నివాలర్పించిన నామ నాగేశ్వరరావు, పువ్వాడ, మధు

లోపలి పేజీలో..



### వందలాది నేతలు, యువకులతో కలిసి...

# బీజేపీలో చేరిన జీవీకే మనోహర్ రావు

5 లో



# అల్లా కృప, దయ అందరిపై ఉండాలి





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం ఖమ్మం నగరంలోని గొల్లగూడెం లో జరిగిన ముస్లింల సామూహిక పవిత్ర ప్రార్థనల్లో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరరావు గారు పాల్గొని, దైవాన్ని ప్రార్థి%శీ%చారు.మనమంతా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. పార్లమెంట్ లో ముస్లిం సోదరుల గురించి గొంతెత్తి మాట్లాడానని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ లో కేసీఆర్ ప్రభుత్వం ముస్లిం సోదరులకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రజలందరిపై అల్లా కృప, దయ, దీవెనలు ఉండాలని, ఈ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతోను, రైతులు మంచి వర్షాలతో పుష్కలంగా పంటలు పండించి, ఆనందంగా జీవించి, చల్లగా వర్ధిల్లాలని నామ దైవాన్ని కోరుకున్నారు. వేలాదిగా సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం లు, ముస్లిం పెద్దలు నామ నాగేశ్వరరావు గారిని ప్రేమతో ఆప్యా%శీ%గా పలకరించి, ఆలింగనం చేసుకొని, మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ, కార్పొరేటర్ వలరాజు, ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షులు తాజుద్దీన్, బాబీ, ముస్లిం మైనారిటీ నాయకులు ఫిరోజ్ తో పాటు పార్టీ నాయకులు తాళ్లూరి జీవన్, తన్నీరు రవి, సింహాద్రి యాదవ్, మోరం పూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి రాజేష్,సరిపూడి గోపి, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రాయల...?

(మొదటిపేజీ తరువాయి..)

పోటీ పడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ హైకమాండ్ ఈ ముగ్గురికి ఖమ్మం ఎంపీ టిక్కెట్ ను ఇచ్చేందుకు విముఖత చూపుతు న్నట్లు తెలిసింది. అందులో భాగంగా ఇతర జిల్లాకు చెందిన మండవ వెంకటేశ్వరరావు పేరు వినిపించినప్పటికి కాంగ్రెస్ నేతలు అంగీకరించనట్లు తెలుస్తోంది.దీంతో జిల్లాకు చెందిన రాయల నాగేశ్వరరావు పేరు తెరపైకి వచ్చింది.రాయల నాగేశ్వరరావు ముదిగొండ మండలం,వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు. రాయల కుటుంబం జన్మతః సీపీఎం కు చెందినప్పటికి... అటు తర్వాత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం రాయల పనిచేస్తున్నాడు. రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ప్రధాన అనుచరుడిగా ఉంటూనే,జిల్లాలోని మంత్రులు పొంగులేటి,తుమ్మల నాగేశ్వరరావు లతో సైతం సఖ్యత కలిగిన నేత పేరుంది. 2021 డిసెంబర్ లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేసి,బిఆర్ఎస్ అభ్యర్థి తాతా మధు తో పోటీ పడి ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో తగిన బలం లేకపోయినప్పటికీ హైకమాండ్ సూచన మేరకు పోటీ చేశారు. వీటన్నింటి నేపథ్యంలో రెండు దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉంటున్నందున రాయల పేరు పరిశీలనలోకి వచ్చింది. ఇటీవల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ పదవిని సైతం రాష్ట్ర ప్రభుత్వం రాయలకు ఇచ్చింది.దీంతో పాటు రాయల నాగేశ్వరరావు కు జిల్లాలోని మిగిలిన నాయకుల ఆశీస్సులు కూడా ఉండటంతో ఆయన పేరు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది.

### ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండు ఆవరణలో చలివేంద్రం ప్రారంభం




**మధిర కెరటం న్యూస్** ప్రతినిధి:గత కొన్ని రోజులుగా ఎండలు మండిపోతుండగా పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మధిర ఆర్టీసీ బస్సు ప్రాంగణంలో దాతలు కోన కనెక్షన్స్ శివాలయం రోడ్, అభి హాసిని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బొల్లెద్దు సంధ్య, ఆర్టీసీ కండక్టర్ అరుణ కుమారి ఆర్థిక సహకారంతో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాసవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లికార్జున రావు చేతులు మీదుగా ప్రారంభించగా మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ శంకర్రావు, ముద్దిశెట్టి రామచంద్రరావు, మెకానికల్ అసిస్టెంట్ మేనేజర్ వెంకటేశ్వరరావు , చారుగుండ్ల వెంకటలక్ష్మి నరసింహారావు, రెవరెండ్ దోర్నాల యేసు పాదం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మధిర పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమంది అనాధలకు అభాగ్యులకు తోడుగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత లను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

### PRTU రాష్ట్ర బాధ్యులు షేక్ మదార్ ఇంట్లో ఘనంగా రంజాన్ వేడుకలు

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** కార్యక్రమానికి హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మధిర %వీజూ్%.ప్రభాకర్,%ూ=ుఖ% జిల్లా అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు %%.వెంకటేశ్వర్లు, %=%.రంగా రావు మాట్లాడుతూ శాంతి సౌభ్రాతత్వానికి నిధర్శనమైన పవిత్రమైన పండుగ రంజాన్ పండగనిఅన్నారు. రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకుని మధిరలో %ూ=ుఖ% రాష్ట్ర బాద్యులు షేక్ మదార్,చాంద్ బేగం దంపతులు వారి స్వగృహం లో రంజాన్ వేడుకలను ఘనం గా నిర్వహించారు. కార్యక్రమంలో %ూ=ుఖ% ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు మోత్కురిమధు, %చీ%.కృష్ణమోహన్, %ఖ.ఎ.ా%చలపతి రావు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి %ఖ%.వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు %ఖ%.వెంకటనర్సయ్య ,రాష్ట్ర బాధ్యులు %ూ%.మోహన్ రెడ్డి,కోట.జయరాజు,మాజీ రాష్ట్ర బాధ్యులు బి.వి.ఆర్,జిల్లా బాధ్యులు %+%.విజయ్ అమృతకుమార్, %=%.బ్రహ్మారెడ్డి, కట్టా.శేఖర్, కొమ్ము.శ్రీనివాసరావు, సతీష్,%ూ=ుఖ% మధిర మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు %జఎ%.రవికుమార్,%+%.కిరణ్ కుమార్,ఎర్రుపాలెం మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు %ూ%.సంగిరెడ్డి,%ూ%.బాలకృష్ణ %ఖుఖీ% మధిర మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు %ూ%.వినోదరావు, %జు%.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని గురువారం ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ లోని పూలే విగ్రహానికి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి, ఆయన సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. బహుజనులు,వెనుకబడిన వర్గాల వారి సమానత్వం కోసం , అణగారిన వర్గాల వారి అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడని అన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ పూలే మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడని , మహిళల అభ్యున్నతికి ఎనలేని సేవలందించారని అన్నారు. భారతీయ సమాజానికి ఆయన ఎనలేని సేవలు అందించిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. కుల,అంటరానితనం నిర్మూళనకు కృషి చేసిన మహనీయుడని అన్నారు. అట్టడుగు వర్గాలు, కులాలు, నిరక్షరాస్యత, మహిళలపై సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగాను, వారి హక్కుల కోసం పోరాడారని అన్నారు. కుల వ్యతిరేక ఉద్యమం నడిపి, మహిళ విద్యను మరింత ముందుకు తీసుకుపో యేందుకు పూలే చేసిన కృషికి విస్తృత గుర్తింపు లభించిందన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేని చదివించడంతో పాటు ఆమెనే ఉపాధ్యాయురాలిగా చేసి, పాఠశాలను స్థాపించి,విద్యను మహిళలకు అందించారని అన్నారు. అట్టడుగు వర్గాల వారి కోసం ప్రత్యేకించి పాఠశాలలు స్థాపించి,వారి ఉన్నతికి అవిశ్రాంతంగా శ్రమించారని అన్నారు.సామాజిక సంస్కరణలపై , స్త్రీ విముక్తి కోసం ఆయన రాసిన రచనలు , వ్యాసాలు ఎంతో ఉత్తేజపర్చాయని అన్నారు. అణిచివేత లేని సమ సమాజం కోసం పూలే నిరంతరం పోరాడిన గొప్ప సామాజిక వేత్త అని అన్నారు.సామాజిక ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ , నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ వలరాజు, పార్టీ జిల్లా నాయకులు ఆర్జేసీ క్రిష్ణ,బచ్చు విజయకుమార్, చిత్తారు సింహాద్రి యాదవ్, గోడ్డేటి మాధవరావు , వాకదాని కోటేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేశ్, కృష్ణప్రసాద్,సరిపూడి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మధిరశ్రీ వేణుగోపాల స్వామి గీతా మందిరం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణం లో చెరుకుమల్లి వారి వీధిలోనున్న శ్రీ వేణుగోపాల స్వామి గీతామందిరం నూతన పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం ఉదయం గీతామందిరంలో ఘనంగా జరిగింది. మధిర వర్తకసంఘం వెంకటేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి అధ్యక్షుడు వేముల తిరుపతిరావు, గీతామంది రం నూతన పాలక కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్య అతిథులుగా హాజరయిన మధిర అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతురావు, ముత్తవరపు వెంకటయ్య, కపిలవాయి జగన్ మోహన్ రావు లు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కొరకు నూతనంగా ఏర్పడిన కమిటీ ఇతోధికంగా కృషిచేయాలని కోరుతూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడు గొండేల సూర్యప్రకాశరావు, కార్యదర్శి మాణిక్యాలరావు, కోశాధికారి వేమూరి సునీల్ మాట్లాడుతూ, దాతల సహాయంతో స్వామి వార్లకు మకర తోరణాలు, గాజు గది, ఉయ్యాల మండపం తదితర ఏర్పాట్లు చేయటానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గణపతి స్వామికి మకరతోరణం తన శ్రీమతి పేరిట ఏర్పాటు చేస్తానని గొండేల సూర్యప్రకాశరావు తెలిపారు. పూర్వపు పాలకమండలి అధ్యక్షుడు కర్లపూడి వాసు మాట్లాడుతూ, తన హయాం లో గీతామందిరం నిర్మాణం జరగటం అదృష్టమని, సహకరించిన దాతలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, టిడిపి నాయకులు గడ్డం రమేష్, బిఆర్ యస్ నాయకుడు కనుమూరి వెంకటేశ్వర్లు, ఈదర మోహన్ రావు,కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాలకోటేశ్వరరావు, %ుఎ% రెడ్డి, న్యాయవాది వాసంశెట్టి కోటేశ్వరరావు, కాజా శ్రీనివాసరావు, చంద్రశేఖర్, కోనా జగదీష్, నేరెళ్ల శ్రీనివాసరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, రమాదేవి, వంకాయలపాటి శ్రీనివాసరావు, తేళ్ల వాసు, బ్రహ్మానందం, వేములపల్లి విశ్వనాథం పాల్గొన్నారు.

## మొబైల్ షాప్ లోకి దూసుకుపోయిన మోటార్ సైకిల్




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** టీవీఎస్ అదుపుతప్పి అంబేద్కర్ సెంటర్ సంగీత మొబైల్స్‌లోకి దూసుకుపోవ టంతో వత్సవాయి మండలం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన అత్తికట్ల స్వామి అనే వ్యక్తికి తీవ్ర గాయాలు మరొకరికి స్వల్ప గాయాలు .స్థానికుల సమాచారంతో హుటాహుటిన మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం చైర్మన్ డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్.

## ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. షేక్ సుకూర్ మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫిత్ర వంటి విలువైన సేవ నియమాల ను పాటిస్తూ దానధర్మాలు చేస్తూ నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్ష చేస్తూ సామాజిక ప్రేమ, శాంతి, సౌభ్రాతృ త్వానికి నిదర్శనమైన పరమ పవిత్రమైన పండుగ రంజాన్ అని ఈ పండుగను కుల మతాలకు అతీతంగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషకరం అంటూ సుకుర్ సభ్యులందరికీ కీర్ పాయసం అందించారు. ఈ కార్యక్రమంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులతోపాటు కలయిక వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## చిలుకూరు కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీ భగీరథ ప్రయత్నం


- ఖర్చు ఎంతైనా ఆ గ్రామానికి మంచినీరు అందించటమే అతని లక్ష్యం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో గ్రామ ప్రజలకు మంచినీరు అందించే ప్రయత్నం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** చిలుకూరు గ్రామంలో ఈ వేసవిలో మంచినీళ్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ట్యాంకుకు నీళు అందక ఇబ్బంది పడుతున్న తరుణంలో మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకులు సంధ్య, నీడమానూరు వంశి లు గ్రామంలోని మంచినీటి ఎద్దడి నివారించడానికి మూడుసార్లు బోర్ వేసిన నీళ్లు పడలేదు. అయినా డబ్బుకు వెరవకుండా మరో ప్రయత్నం చేయగా నాలుగోసారి బోరు బోరుపడి నీళ్లు వచ్చినాయి. దీనితో గ్రామస్తుల్లో ఆనందం వెల్లివిరిసింది. వంశి భగీరథ ప్రయత్నంతో చిలుకూరుకు మంచినీరు లభించింది. దీనితో గ్రామస్తులు నిడమానూరు వంశీని అభినందించారు. సుమారు వందల మీటర్ల పొడుగు పైప్ లైన్లు వేసి మంచినీరు అందించి వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చేసిన ఘనత కాంగ్రెస్ నాయకులు వంశీ దే. గత పది రోజులుగా మంచినీటి సరఫరా లేక ఇబ్బంది పడుతున్న చిలుకూరు ప్రజలకు భగీరథ ప్రయత్నం చేసి మంచినీళ్లు అందించిన వంశీని మిగతా గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే జీవితం ఆదర్శనీయం

- సిపిఎం పార్టీ అధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన మహాత్మా జ్యోతి రావు పూలే జీవితం అందరికీ ఆదర్శ నియం అని గార్ల సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. సామాజిక కార్యకర్త,సామాజిక సంస్కరణ ఉద్యమ నాయకుడు మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను సిపిఎం అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్ధానిక జ్యోతి రావు పూలే దంపతుల విగ్రహాల కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన జయంతి సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన సంఘసంస్కర్త పూలే భావితరాలకు సైతం ఆదర్శప్రాయంగా నిలిచారని చెప్పారు.జ్యోతి రావు పూలే నాడు సంఘం లో ఉన్న దురాచారాలను రూపు మాపడానికి అహర్నిశలు కృషి చేశారని,ఎన్ని అటంకాలు ఎదురైన లెక్క చేయకుండా పీడిత ప్రజల కోసం శ్రమించారని,తన భార్య సావిత్రి బాయి పూలే కు అండగా నిలిచి దేశంలో తొలిసారిగా బాలికల విద్య కోసం ఎంతో శ్రమించారని తెలిపారు.బాల్య వివాహాలను వ్యతిరేకించి, వితంతు వివాహాలను ప్రోత్సహించారని అన్నారు.జ్యోతి రావు పూలే పోరాట ఫలితంగా నేడు కుల,మత,వర్గ విభేదాలు లేకుండా విద్య అందరికీ అందుబాటు లోకి వచ్చిందని పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు అంబటి వీరాస్వామి, ఆలవాల రామకృష్ణ,ఎడ్ల వెంకటేశ్వర్లు, కందునూరి మహేశ్వరావు,జి. వీరభద్రం, కోటయ్య, సాయి, అంజయ్య, రమేష్, కాగితపు ఎల్లయ్య, నాగేశ్వరరావు, శ్యామ్, సంపత్, సురేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు

**చింతకాని కెరటం న్యూస్ ప్రతినిధి ఏప్రియల్ 11:** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ముస్లిం సోదరులు మసీదులు, ఈద్గాల వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మత పెద్దలు రంజాన్ విశిష్టతను తెలియజేశారు. శాంతి,సహనం,ఓర్పు ఇస్లాం గొప్పతనాన్ని తెలియజేస్తుందని అభివర్ణించారు.ముస్లిం సోదరులను, హిందూ సోదరులు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ ముస్లిం ఐక్యతను చాటి చెప్పారు. ప్రత్యేక ప్రార్థనల్లో మత పెద్దలు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు..



## స్త్రీ సమానత్వాన్ని కోసం పోరాడైన వ్యక్తి జ్యోతిబాపూలే

- జ్యోతిబాపూలే గొప్ప సామాజిక విప్లవకారుడు...పోతినేని సుదర్శన్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** బోడేపూడి భవన్ లో సిపిఎం ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతనేని సుదర్శన్ మాట్లాడుతూ పూలే చేసిన కృషిలో చదువు ప్రాముఖ్యతను గురించి మాత్రమే చెబితే సరిపోదు. సైన్స్ అంతగా అభివృద్ధి కానీ ఆ రోజుల్లో 150 సంవత్సరాల క్రితమే మూఢనమ్మకాలను వ్యతిరేకించి, స్త్రీ సమానత్వాన్ని కోరుతు, తన భార్య సావిత్రిబాయి పూలే ద్వారా శూద్ర, అతిశూద్ర మహిళలకు చదువు నేర్పించాడు. అదేవిధంగా వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ, వ్యవసాయ సంస్కరణలు ప్రతిపాదించాడు. అనేక సంస్కరణలు చేసి మహాత్మా బిరుదు పొందాడు. వారు చేసిన వాటిని ఆచరించి అందరికీ ఆదర్శంగా ఉండడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కార్యదర్శి మండవ పనింద్రకుమారి మద్దాల ప్రభాకర్ తేలపుల రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు పడకంటి మురళి వట్రానపు మధు నాయుడు శ్రీరాములు కుక్క మోహన్ రావు దొంతి వీరాచారి కిషోర్ బాజినేని వెంకట నరసయ్య చేయ గుండి వెంకాయమ్మ, ఇతరులు పాల్గొని జ్యోతిబాపూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

## రెడ్ హిల్స్‌లో రంజాన్ వేడుకలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా ఖమ్మం నగర అధ్యక్షులు జావిద్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మన రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, టెక్స్ టైల్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సహకరించండి!

- డాక్టర్ వాసిరెడ్డి రామనాథంను కోరిన ఎంపీ నామ నాగేశ్వరరావు
- గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఎంపీ నామ
- ఎంపీ నామ ను శాలువాతో సత్కరించిన రామనాథం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల్లో తనకు సహకరించాలని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కోరారు. గురువారం సాయంత్రం నామ మధిరలోని నివాసంలో రామనాథం ను మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ పార్టీతో ఉన్న జ్ఞాపకాలను, రామనాథంతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎంపీ నామను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, టీడీపీ మధిర మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మర్నీడి పుల్లారావు మల్లాది హనుమంతురావు రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, స్థానిక కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వరరావు,



వాసిరెడ్డి ఉపేందర్, వినుకొండ కృష్ణమూర్తి, ఐటీడీపీ నాయకులు వేమూరి సునీల్, వేల్పుల కొండ, మైనీడి జగన్, వట్టికొండ నాగేశ్వరరావు, పాశం రామనాథం, యడవల్లి నాగభూషణం, చట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గార్ల మండలంలో ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలు





**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** ముస్లిం సోదరులు పవిత్రమైన రంజాన్ మాసం లో నెలరోజుల పాటు ఉపవాస దీక్షల అనంతరం ఈదుల్ ఫితర్ వేడుకలను గురువారం గార్ల లో ఘనంగా జరుపుకున్నారు. తెల్ల వారు జామున స్థానిక మసీదు లో ప్రార్థనల అనంతరం గార్ల మండల కేంద్రంలోని ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నెలరోజుల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలు చేసి ఈదుల్ ఫితర్ వేడుకలను జరుకుంటున్న ముస్లిం సోదరులకు, పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, హిందువులు, క్రైస్తవులు శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల కోసం గార్ల జమా మసీదు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. రంజాన్ మాసం విశిష్టత మత గురువు నదీం అక్తర్ ముస్లిం సోదరులకు వివరించగా ఎండి రయ్యాన్ సహకరించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ షఫీయోద్దీన్, షేక్ బుడాన్, సభ్యులు మొహ్మద్ జిలానీ, హైమద్, ఎస్ కె యాకుబ్ జాని, షేక్ మౌలానా, షేక్ సత్తార్, బాబ్లీ, జుల్ఫేక జిల్ఫేఖర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే కి నివాళు లర్పించిన సండ్ర వెంకట వీరయ్య

**సత్తుపల్లి, కెరటం న్యూస్:** బడుగు బలహీనవర్గాలకు ఆశ జ్యోతి ,భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త మరియు రచయిత జ్యోతిరావు ఫూలే గారి జయంతి సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య గారి క్యాంపు కార్యాలయంలో వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళిలర్పించి, వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, అమరవరపు కృష్ణరావు, మేకల నరసింహరావు, మాధురి మధు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, మారుతి సూరిబాబు, పంతంగి సాంబ, బెల్లంకొండ రాము, వేవులపల్లి మధు, వలి, మారికంటి శ్రీను, వినుకొండ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

# నామ గెలుపు కోసం కృషి చేయాలి

- ముదిగొండ, బోనకల్, చింతకాని మండలాల నాయకులు సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్
- మండల స్థాయిలో జనరల్ బాడీ లు ఏర్పాటు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకి గెలుపు కోసం పార్టీ



నాయకులు కార్యకర్తలు అహర్నిశల కష్టపడి పనిచేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కోరారు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు మండల స్థాయిలో ముఖ్య కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈనెల13న ముదిగొండ లో జరిగే మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు జిల్లా నాయకులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా మండలానికి పది నుండి 20 మందిని పార్లమెంటరీ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశారు.

# వందలాది నేతలు, యువకులతో కలిసి... బీజేపీలో చేరిన జీవీకే మనోహర్ రావు

కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి

ప్రముఖ న్యాయవాది, ఉమ్మడి ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు జీవీకే మనోహర్ రావు గురువారం బీజేపీ లో చేరారు. ఆయన నాయకత్వంలో దాదాపు వెయ్యి మంది వివిధ పార్టీల నేతలు, యువకులు కూడా పార్టీలో చేరారు. గురువారం ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి బీజేపీ కండువా కప్పి మనోహర్ రావుకి స్వాగతం పలికారు. మనోహర్ రావు గారి చేరికతో ఖమ్మం లో బీజేపీ విజయం చాలా సులువయ్యిందని మనోహర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రాజకీయాలు కంపుగా మారాయని, కాంగ్రెస్ పార్టీ మీద ఇష్టం లేకపోయినా అధికారం కట్టపెట్టారని, నాలుగు నెలల్లో చుక్కలు చూపిస్తున్న కాంగ్రెస్ మీద ప్రజల్లో అసంతృప్తి తీవ్రంగా ఉందని చెప్పారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే పనికిరాకుండా పోతుందని, దేశాన్ని ప్రపంచంలోనే బలమైన శక్తిగా మారుస్తున్న మోడీని మూడో సారి గెలిపించాలని కోరారు. క్లస్టర్ ఇన్చార్జి మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ– మనోహర్ లాంటి ప్రతిభ గల నాయకుడు పార్టీకి అవసరమని



చెప్పారు. ఖమ్మం లో బీజేపీ విజయం ఖాయమయ్యిందని చెప్పారు. మనోహర్ రావు పునరాగమనాన్ని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హృదయపూర్వకంగా స్వాగతించారు. ప్రజల్లో మోడీ పట్ల ఉన్న ప్రేమాభిమానాలు తన ప్రచారంలో స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. కార్యకర్తలు 30 రోజులు శ్రమిస్తే ఖమ్మం లో కమల వికాసం తథ్యమని చెప్పారు. ఖమ్మం నియోజకవర్గ ప్రభారి శ్రీకాంత్ మాట్లాడుతూ – 2024 ఎన్నికల వైపు యావత్ ప్రపంచం చూస్తోందని, మోడీ మూడో సారి ప్రధాని అయి భారత్ ను అగ్రదేశంగా మారుస్తారని అన్నారు. మనోహర్ రావు సెకండ్ ఇన్నింగ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీజేపీ కి గట్టి ఊపునిచ్చింది కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ కు బుద్ధిచెప్పి బీజేపీని గెలిపించాలని జిల్లా మాజీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి చెప్పారు. మనోహర్ రావు పార్టీలో చేరడంతో కొత్త ఊపు వచ్చిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ చెప్పారు. మోడీ జీ ఇచ్చిన స్ఫూర్తితో... మనోహర్ రావు మాట్లాడుతూ– తిరిగి సొంత గూటికి చేరుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ గారు చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఉన్న ప్రతి పేద బడుగు బలహీనవర్గాలకు చేరుతున్నాయని అని తెలిపారు. కేంద్రంలో నరేంద్రమోడీ గారి ప్రభుత్వం లేకపోతే ఎంతో నష్టపోతామని, ఆయన స్ఫూర్తితో పార్టీలో మళ్ళీ చేరుతున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన మీదుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ లో చేరిన వారిలో కిరణ్, రామారావు, రాధాకృష్ణ, హరిప్రసాద్ శివ కృష్ణ, ప్రవీణ్, సన్ని, సోను , సునీల్ సందీప్ నందు నరేష్ శివ, రఘు, సాయి, గౌతం, సురేష్, అశోక్,, బిళ్ల , ప్రేమ్ చిన్న, పాషా, రఘు, తెలంగాణా క్రాంతి, గోపి, వేణు, చెర్రీ ఉదయ కూడా ఉన్నారు.

# మహోన్నతుడు మహాత్మా పూలే

**టీజీఓ ఆధ్వర్యంలో జ్యోతి రావు పూలే కు ఘన నివాళులు**

**ముఖ్య అతిథిగా విచ్చేసిన టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నవయుగ వైతాళికులు సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఘనంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం ఆధ్వర్యంలో టీజీవో భవనంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ గెజిటెడ్అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించినారు ... ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ...



బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వారి జీవితాన్ని త్యాగం చేసి బాల్య వివాహాలు నిర్మూలనకు కృషిచేసి... సత్యశోధక్ సమాజ్ స్థాపించి సమాజంలో ఉన్న కుల నిర్మూలన నీ నిర్మూలించడానికి నిరంతరం శ్రమించిన శ్రామిక జీవి మహాత్మ జ్యోతిరావు పూలే వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి అదేవిధంగా సామాజిక సంస్కర్తలకు మార్గదర్శకులు.. వారి అడుగుజాడల్లో మనమందరం ముందుకు వెళ్లాలని వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని తెలియజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో టి జి ఓ అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ జిల్లా ట్రెజరర్ శేషు



ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు వల్లోజి శ్రీనివాసరావు ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వెంటపల్లి సత్యనారాయణ భద్రాద్రి కొత్తగూడెం టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ బానోత్ దస్రు వేల్పుల శ్రీనివాసరావు ప్రసన్న కుమార్ ఎన్ వి కృష్ణారావు కనపర్తి వెంకటేశ్వర్లు టీజీవో ప్రధాన కార్యదర్శి సుధారాణి లావణ్య జే.వి రామకృష్ణ పి వీరస్వామి టీఎన్జీవో నాయకులు గంగవరపు బాలకృష్ణ తాళ్లూరి శ్రీకాంత్ జయపాల్ హరికృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలేకు ఘన నివాళి



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని యుటీఎఫ్ భవన్,ఖమ్మం నందు ఘనంగా నిర్వహించనైనది. జ్యోతిబాపూలే చిత్రపటానికి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి.నాగేశ్వరరావు, లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి.సురేష్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యశోధక్ సమాజ్ సంస్థను స్థాపించి సమాజాన్ని చైతన్య పరిచారని, దేశంలోనే మొదటి పాఠశాలను నెలకొల్పిన మహనీయుడు జ్యోతిబాపూలే అని, స్త్రీలు చదువుకుంటేనే చైతన్యవంతం అవుతారని చదువు ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని 200 సంవత్సరాల క్రితం గుర్తించి విరివిగా పాఠశాలలు స్థాపించడం కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని, సమాజంలో దురాచారాలను రూపుమాపటం కోసం కృషి చేసిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి. వెంకన్న , కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు పినపాక.సురేష్, శ్రీకాకుళం. సతీష్ , యు నాగేశ్వరరావు ,కృష్ణారావు, గురవయ్య, ప్రీతం, రంగారావు, వెంకటేశ్వరరావు, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.